01ATP24F_01ATP24F.qxd 24-12-2023 PM 11:20 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 25 డిసెంబర్ 2023 పేజీలు : 04


# డా.గజల్ శ్రీనివాస్‌కు పెనుకొండ దర్గా జాతీయ సమైక్యతా జీవన సాఫల్య పురస్కారం



గజల్ శ్రీనివాస్ (ఫైల్‌ఫోటో)



మాట్లాడుతున్న దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా

**పెనుకొండ, డిసెంబర్ 24 ప్రభాతవార్త**

పెనుకొండ బాబయ్యస్వామి 751 ఉరుసు మహోత్సవాల సందర్భంగా ప్రఖ్యాత గజల్ గాయకుడు, ముమ్మూర్లు గిన్నిస్ ప్రపంచ రికార్డుల సృష్టికర్త, ప్రపంచశాంతి సాంస్కృతిక దూత డాక్టర్ గజల్ శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మకమైన పెనుకొండ దర్గా జాతీయ సమైక్యతా జీవన సాఫల్య పురస్కారం-2023ను అందిస్తున్నట్లు దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా తెలిపారు. డిసెంబర్ 25న సాయంత్రం పెనుకొండ దర్గా ఉరుసు ఉత్సవంలో లక్షలాది మంది భక్తుల సమక్షంలో పురస్కారం ప్రధానం చేయనున్నారు. అనంతరం డా.గజల్‌శ్రీనివాస్, జాతీయ సమైక్యత, సూఫీ గజళ్లు ఉర్దూ, తెలుగు భాషలలో గానం చేస్తారని నిర్వహకులు ఆయన తెలిపారు.

# అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

**-లేపాక్షిని యునెస్కోలో చేర్చేందుకు ప్రధానితో చర్చిస్తా -కేంద్ర టెలికమ్యూనికేషన్‌శాఖామంత్రి దేవ్‌సిన్హ్‌చౌహాన్**





మాట్లాడుతున్న కేంద్ర మంత్రి దేవ్‌సిన్హ్‌చౌహాన్ , స్వయం సహాయక మహిళా సంఘాలకు చెక్కు అందచేస్తున్న దృశ్యం

**లేపాక్షి, డిసెంబర్ 24 ప్రభాతవార్త**



హాజరైన మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు

ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేవిధంగా చూడడం కోసం వికసిత్ భారత్ సంకల్పయాత్ర చేపట్టడం జరిగిందని కేం ద్ర టెలికమ్యూనికేషన్‌శాఖామంత్రి దేవ్‌సిన్ హ్‌చౌహాన్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన లేపాక్షి ఓరియంటల్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్య క్రమానికి కేంద్రమంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడి విశేష కృషి చేస్తున్నారన్నారు. 2024 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచ దేశాలకు గుర్తించే విధంగా ప్రధాని నరేంద్రమోడి దృఢసంకల్పంతో ఉన్నారన్నారు. రాజకీయ నాయకులు, అధికారులు సమన్వయంతో కృషి చేసి దేశాన్ని అభవృద్ధి పథంలో నడిపించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. గత పది సంవత్సరాలుగా నరేంద్రమోడి దేశంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా పిఎం జన్‌ధన్ యోజన, పిఎం సురక్ష బీమా యోజన, పిఎం జీవనజ్యోతి, బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధాని ఉజ్వల యోజన వంటి పథకాలు భారతదేశం వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు అమలు చేయడం జరిగిందన్నారు. వాటి అమలు తీరును పరిశీలించేందుకే దేశ వ్యాప్తంగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర నరేంద్రమోడి సూచనతో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగానే లేపాక్షి మండలంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లేపాక్షి సర్పంచు ఆదినారాయణ లేపాక్షిని యునెస్కోలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు స్పందించిన కేంద్రమంత్రి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయంతో పాటు నంది విగ్రహాన్ని యునెస్కోలో చేర్చే విధంగా చర్యలు తీసుకునేందుకు ప్రధాని నరేంద్రమోడితో చర్చిస్తామని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో డిఆర్‌డిఒ పిడి నర్సయ్య, గ్రామ వార్డు సచివాలయాల కో ఆర్డినేటర్ శివారెడ్డి, డిఎల్‌డిఒ శివకుమార్, లేపాక్షి సర్పంచు ఆదినారాయణ, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, వజ్ర భాస్కర్‌రెడ్డి, కేంద్ర విత్తన అభివృద్ధి డైరెక్టర్ రమేష్‌రెడ్డి, మేడికుర్తి హరి, పిడి పార్థసారధి, ఆదర్శకుమార్, బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుబ్బారావు, ఎంపిడిఒ నరసింహనాయుడు, డిప్యూటి తహశీల్దార్ కుమార్‌రెడ్డిస్వామి, కేంద్ర క్షేత్ర ప్రచార సమాచార మంత్రిత్వ ప్రతినిధి ఫణికుమార్, శ్రీనివాసులు, ఎంఇఒ నాగరాజు, ఏపిఎం జయచంద్ర, మండల పరిషత్ ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, వివిధ శాఖల అధికారులు, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన-టిడిపి మధ్య సీట్లు సర్దుబాటు

# సంక్రాంతికి కొలిక్కి వచ్చేనా...



- రాయలసీమ జిల్లాల్లో 8 నుంచి 10 సీట్లు అడుగుతున్న జనసేన
- పార్టీల జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు ప్రతిపాదనలు
- తమకే ఆ సీట్లు కావాలంటున్న తెలుగుదేశం పార్టీ నేతలు



**అనంతపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో తెలుగుదేశం-జనసేన మధ్య పొత్తు వచ్చే ఎన్నికల్లో సీట్లు కేటాయింపుపై సర్దుబాటుపై వచ్చే సంక్రాంతి పండుగలోగా చర్చలు కొలిక్కి వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు-జనసేన అధినేత పవన్ కళ్యాన్ మధ్య ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిగాయని, ఆ తర్వాత పార్టీ జిల్లా అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలతో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తరచూ సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారని సమాచారం. అందులో భాగంగా రాష్ట్రంలో దాదాపు 45 నుంచి 50 శాసనసభ స్థానాలు తమకు ఇవ్వాలని జనసేన పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీకి ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం. అందులో భాగంగా రాయలసీమ జిల్లాల నుంచి 8 నుంచి 10 శాసనసభ స్థానాలు తమకు ఇవ్వాలని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ ముఖ్యుల దగ్గర ప్రతిపాదించినట్లు సమాచారం. అందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి అనంతపురం, ధర్మవరం, గుంతకల్లు, కదిరి, పుట్టపర్తి శాసనసభ స్థానాలు. కర్నూలు జిల్లా నుంచి ఆళ్లగడ్డ, నంద్యాల శాసనసభ స్థానాలు, కడప జిల్లా నుంచి రాజంపేట, రైల్వే కోడూరు శాసనసభ స్థానాలు, చిత్తూరు జిల్లా నుంచి తిరుపతి, చిత్తూరు శాసనసభ స్థానాల్లో టిడిపి జనసేన పొత్తులో భాగంగా జనసేన అభ్యర్థులను బరిలో దింపుతామని ప్రతిపాదించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ విధంగా కోస్తా జిల్లాల్లోని ఉమ్మడి జిల్లాల్లో తూర్పు, పశ్చిమ జిల్లాల్లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా, నెల్లూరు, ప్రకారం జిల్లా జనసేన తమ అభ్యర్థులను బరిలో దింపే విధంగా సీట్లు అడుగుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులతో అంతర్గతంగా నిర్వహిస్తున్న సమావేశాల్లో పార్టీ నిర్ణయించిన సీట్లలో అభ్యర్థుల గెలుపుకోసం గట్టిగా పని చేయాలని తెలుగుదేశం పార్టీ కేటాయించిన సీట్లలో ఆ పార్టీ అభ్యర్థుల కోసం జనసేన శ్రేణులు సైనికుల్లా పని చేయాలని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ దిశ నిర్దేశం చేస్తున్నట్లు సమాచారం. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో టిడిపి-జనసేన పొత్తులో భాగంగా జనసేనకు ఏఏ సీట్లు కేటాయిస్తారన్నది ఇటు జనసేనలోనూ అటు తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్రంలో 25 నుంచి 30 స్థానాలకు మించి జనసేనకు సీట్లు కేటాయించే పరిస్థితి లేదని వైసీపీ నేతలు చెప్పడాన్ని అది వాళ్ల మైండ్‌గేమ్ అని రాష్ట్రంలో 50 స్థానాలకుపైగా తమకు సీట్లు కేటాయిస్తారని జనసేన నాయకులు చెబుతున్నారు. రాయలసీమలో 54 స్థానాలు ఉంటే మేము అడుగుతున్నది దాదాపు 12 స్థానాలకుపైగా ఉన్నాయని జనసేన పార్టీ ముఖ్యులు చెబుతున్నట్లు తెలియవచ్చింది. అయితే జనసేనకు ఎక్కువ సీట్లు కేటాయిస్తే తమ పరిస్థితి ఏమిటని తెలుగుదేశ ంపార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం అర్బన్ స్థానంలో టిడిపి తరుపున మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, అనంతపురం అర్బన్ బ్యాంకు ఛైర్మన్ జెవల్ మురళీధర్ తదితరులు ఆశిస్తున్నారు. ధర్మవరం స్థానంలో ఆ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, పుట్టపర్తి స్థానంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, గుంతకల్లు స్థానంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, పెరుమాళ్ల జీవానందరెడ్డి తదితరులు కదిరిలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ టీడీపీ తరపున టికెట్లు ఆశిస్తున్నారు. ఇదే విధంగా ఉమ్మడి కర్నూలు, చిత్తూరు, కడప జిల్లాల్లో స్థానిక టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ టికెట్లు ఆశిస్తున్నారు. తమకే సీట్లు ఇవ్వాలని టిడిపి నేత చంద్రబాబునాయుడుపై ఒత్తిడి తెస్తున్నారు. వైకాపా ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, వైసీపీకి వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని, ఇప్పుడు తమకు సీట్లు కేటాయించక పోతే మా పరిస్థితి ఏంటని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ప్రశ్నిస్తున్నారు. అయితే వైసీపీ ఓటమే లక్ష్యంగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ముందుకు వచ్చినందున జనసేన తరుపున పలు స్థానాల్లో జనసేన అభ్యర్థులను బరిలో దింపేందుకు , వారిని గెలిపించేందుకు టీడీపీ కార్యకర్తలు, సంసిద్ధం తెలపాల్సిన అవసరం ఉందని, జనసేన క్రిశీలక కార్యకర్తలు వాదిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో టిడిపి, జనసేన మధ్య సీట్ల కేటాయింపు సర్దుబాటు ప్రక్రియ రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ భరితంగాఉంది.

# నత్తే నయం..!

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొన'సాగు'తున్న 'నాడు-నేడు' పనులు
- ఒకేషనల్ తరగతి గదుల పైకపు తొలగించి ఏర్పాటు చేయని దైన్యం
- ఒక షెడ్డు నిర్మాణంతోపాటు మైనర్ రిపేర్లు మాత్రమే పూర్తీ చేసిన వైనం
- మరుగుదొడ్ల నిర్మాణాలు సైతం పూర్తీ చేయకుండా వదిలేయడంతో ఇబ్బందులు
- మంజూరైన రూ.1.14 కోట్లలో సగం పనులు కూడా జరుగని దయనీయ స్థితి
- ఇలా అయితే మరో ఏడాదైనా పనులు పూర్తీ కావంటున్న విద్యార్థులు



ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో అర్థాంతరంగా ఆగిపోయిన ఒకేషనల్ తరగతి గదుల మరమ్మతుల దృశ్యాలు



**ఉరవకొండ, డిసెంబర్ 24 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణ నడిబొడ్డులోని ఎస్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనులు నత్తనడకన సాగుతున్నాయి. తరగతి గదుల కొరతను తీర్చి విద్యార్థులకు మౌళిక వసుతులు మెరుగుపర్చేందుకుగాను 1.14 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గత ఏడాది అక్టోబర్‌లో ఆధునికీకరణ పనులు ప్రారంభంకాగా నేటికీ ఒక షెడ్డు, చిన్నపాటి రిపేర్లు తప్ప ప్రధానమైన పనులేవీ పూర్తీ కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నుంచి సరైన సమయంలో జరిగిన పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతోనే ఈ పరిస్థితులు నెలకొన్నాయని తెలుస్తోంది. వివరాల్లో వెళితే... ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోనే ప్రస్తుతం బాలికల జూనియర్ కళాశాలను ప్రత్యేకంగా నిర్వహిస్తుండటంతో గదుల కొరత ఏర్పడి ఇంటర్ విద్యార్థులు సైతం చెట్ల కింద చదువుకునే పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి తొలి విడతలో పాఠశాలలను ఆధునికీకరించిన విషయం తెలిసిందే. రెండవ విడతలో పాఠశాలలతోపాటు కళాశాలల్లోనూ నాడు-నేడు పనులు చేపట్టింది. అందులో భాగంగా స్థానిక కళాశాలకు 1.14 కోట్ల రూపాయలు మంజూరు చేయగా గత ఏడాది అక్టోబర్‌లో పనులు ప్రారంభమయ్యాయి. అయితే ఏడాది కాలం పూర్తీ అయినా ఇప్పటి వరకు పాత హాస్టల్ భవనాల (ప్రస్తుతం వాటికి మరమ్మతులు చేయించి తరగతి గదులుగా వినియోగిస్తున్నారు) ముందు వరండాలో షెడ్డు ఏర్పాటు చేయగా ఆ షెడ్డునే తరగతి గదిగా మార్చి విద్యార్థులకు చదువు చెప్పాల్సి వస్తోంది. ఒకేషనల్ విద్యార్థులకు చెందిన తరగతి గదుల పైకప్పు, గోడలు పూర్తీగా శిథిలంకాగా వాటిని తొలగించగా ఇప్పటివరకు పైకప్పు వేసి మరమ్మతులు చేయకపోవడంతో మోండి గోడలు దర్శనమిస్తున్నారు. విద్యార్థుల కోసం నిర్మిస్తున్న వాష్ రూమ్‌ల (మురుగుదొడ్లు) నిర్మాణం సైతం పూర్తీ కాకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదు. ఒక్క పుస్తకం కూడా లేని గ్రంధాలయంకు మాత్రం మైనర్ రిపేర్లు చేసి కనీసం పెయింటింగ్ కూడా చేయకుండా వదిలేశారు. జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించకుంటే మరో ఏడాదైనా కళాశాలలో నాడు-నేడు పనులు పూర్తీ అయ్యే పరిస్థితులు కనబడటంలేదని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు వాపోతున్నాయి.



పాత హాస్టల్ భవనాల ముందు నూతనంగా నిర్మించిన షెడ్‌ను తరగతి గదిగా మార్చిన దృశ్యం

# మడకశిర తహశీల్దార్ సస్పెన్షన్

**శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని మడకశిర తహశీల్దార్‌గాపని చేస్తున్న ముర్షావలిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. పై స్థాయి అధికారుల, మంత్రుల పర్యటనల ఖర్చుల పేరుతో బారీగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న మడకశిర తహశీల్దార్‌పై జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. సత్యసాయి జిల్లా మడకశిర తహశీల్దార్‌ముర్షావలిని మేళవాయి పంచాయతీకి చెందిన ఓ రైతు తన సొంత పొలం సమస్యను తహశీల్దార్ దృష్టికి తీసుకుపోగా, అధికారులు డబ్బులు లేనిదే పని చేయరని ఆవేదనతో మడకశిర తహశీల్దార్‌ను గురించిసిఎం దృష్టికి సైతం తీసుకెళ్ళినట్లు తెలుస్తున్నది. రైతు సమస్యలను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్ళిన సమయంలో ఆ తహశీల్దార్ వెటకారంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి లాంటి వారే డబ్బులు తీసుకొని అవినీతికి పాల్పడుతుంటే మేమెంతా అనడం, మాపై అధికారులు మాకు డబ్బులు ఇవ్వరు, మీలాంటి రైతుల దగ్గరి నుండి వసూలు చేసే పర్యటనల సందర్భంలో ఖర్చుచేస్తుంటామని వ్యాఖ్యానించడం జరిగింది. ఈ నెల 13వ తేది టెక్స్‌టైల్స్ ప్రిన్సిపుల్ సెక్రెటరీ సునీత వచ్చినప్పుడు వారి భోజన ఖర్చుల నిమిత్తం లక్షా 70 వేల రూపాయలు ఖర్చు అయినట్లు చెప్పడం, ఇలాంటి ఖర్చులను నా జీతం డబ్బుల నుండి ఇవ్వాలా? అంటూ రైతునే ప్రశ్నించడం జరిగింది. రైతులతోనే వసూళ్ళు చేసి పై స్థాయి అధికారులు వచ్చినప్పుడు ఇలాంటి ఖర్చులను పెడుతుంటామని ఆ రైతుకు సమాధానంగా తహశీల్దార్ చెప్పడం దృష్ట్యా జిల్లా ఉన్నతాధికారులు తహశీల్దార్‌పై దృష్టి సారించి పూర్తీ స్థాయిలోసమగ్ర విచారణ జరిపించిఅవినీతి తహశీల్దార్‌పై సస్పెన్షన్ వేటు వేయడం జరిగింది.

# క్రిస్మస్ వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలి





**పుట్టపర్తి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లాలోని క్రిష్టియన్ సోదరులందరూ క్రిస్మస్ పర్వ దిన వేడుకలను సుఖసంతోషాలతో ఘనంగాజరుపుకోవాలని శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు రెండు వేరు వేరు ప్రకటనల్లో ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిష్టియన్ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన వారు ఏసు ప్రభువు చూపిన మార్గంలో అందరూ నడవాలని ఆకాక్షించారు.

**"స్పందన కార్యక్రమం రద్దు"** ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఈ నెల 25 సోమవారం క్రిస్మస్ పర్వదిన వేడుకల సందర్భంగా సెలవుదినం కావడంతో రద్దు చేస్తున్న ట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు తెలియజేశారు. కావున జిల్లా ప్రజలు ఇది గమనించి జిల్లా కేంద్రానికి అర్జీలు సమర్పించేందుకు రావద్దని కోరారు.

# ప్రమాదంలో మరణించిన వారికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలి

**- నలుగురు అన్నదాతలు దుర్మరణం.. - మరణించిన రైతు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షలు, ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.. - టిడిపి సీనియర్ నేత పిజెఆర్ డిమాండ్..**



పిజెఆర్ ట్రస్టు సభ్యులు పెరుమాళ్ల జీవానందరెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో**

జాతీయ రైతుల దినోత్సవం రోజునే రైతులు పనులలో ప్రమాదవశాత్తు మరణించడం చాలా బాధాకరంగా ఉందని వెంటనే వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలీని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, గుంతకల్లు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. గుత్తి మండలం మాముడూరు గ్రామానికి చెందిన రైతులు పండించిన పంటను కల్లూరు రైస్ మిల్ నుంచి బియ్యం ఆడించుకుని ట్రాక్టర్‌లో బియ్యం బస్తాలు వేసుకొని తిరిగి వారి స్వగ్రామానికి వెళ్తూ ఉండగా మార్గ మధ్యలో కల్లూరు ఎన్‌హెచ్ 44 హైవేలో బెంగుళూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న వోల్వా బస్సు ట్రాక్టర్‌ను ఢీ కొట్టడంతో ట్రాక్టర్‌లో ఉన్న రైతులు చిన్న తిప్పయ్య, శ్రీరాములు, నాగార్జున, శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. జాతీయ రైతుల దినోత్సవం రోజే ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరగడం చాలా బాధాకరంగా ఉందన్నారు. మరణించిన రైతు కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షలు, ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియో వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మరణించిన రైతన్న కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ పిజెఆర్‌ట్రస్టు అండగా ఉంటుందన్నారు.



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న జీవానందరెడ్డి




02ATP27_02ATP27.qxd 24-12-2023 PM 10:44 Page 1



## వైభవంగా హనుమాన్ జయంతి

**హిందూపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త**



మూలవిరాట్లకు ప్రత్యేక అలంకరణ దృశ్యం

పట్టణంలోని 32వవార్డు శ్రీసత్య సాయినగర్‌లో వెలసిన శ్రీమంజునాథ, శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు వైభంగా జరిగాయి. శివునికి, ఆంజనేయ స్వామికి విశేష పుష్పాలంకరణ చేశారు. హోమాలతో పాటు పల్లకి ఉత్సవం నిర్వహించారు. తదుపరి అన్నసంతర్పణ చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యాయులు ఈడిగ రామకృష్ణప్ప, పంచ వెంకటరాముడు, అర్చకులు శ్రీరామశర్మ, పవన్‌కుమార్, భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## సిఎంను కలిసిన పురం నాయకులు

**హిందూపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త**



జగన్‌తో మాట్లాడుతున్న నాయకులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపుల పాయకు వచ్చిన సందర్భంగా హిందూపురం నుండి వైసిపికి చెందిన చలివెందుల లక్ష్మినారాయణరెడ్డి, సర్పంచు ఉపేంద ర్‌రెడ్డి, తదితరులు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అంశాలపై సిఎంకు వివరించినట్లు తెలిసింది.

## తూముకుంటలో ఉచిత వైద్యశిబిరం

**హిందూపురం టౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త**



వైద్య శిబిరం ప్రారంభిస్తున్న చలపతి

మణిశరణ్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు చలపతి ఆధ్వర్యంలో మండలంలోని తూముకుంట ఏపిఐఐసి ప్రాంగణంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. తూముకుంట, గొల్లాపురం, గుడ్డంపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. కార్యక్రమంలో చలపతి మాట్లాడుతూ కిమ్స్ సవేరా ఆసుపత్రి, పుష్పగిరి కంటి ఆసుపత్రి కడప వారి సహకారంతో ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## ఎస్ఎస్‌వైవివిఎన్ స్కూల్ విద్యార్థుల అద్భుత ప్రదర్శన

**చిలమత్తూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త**



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివారం ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ కార్యక్రమానికి కేంద్రమంత్రి దేవ్‌సిన్హ్‌చౌహాన్ ముఖ్యఅతిధిగా విచ్చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి ప్రజలకు అందుతున్న అనేక సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిలమత్తూరు మండల కేంద్రంలో వున్న ఎస్ఎస్‌వైవివిఎన్ స్కూల్ విద్యార్థుల నృత్యప్రదర్శన, దేశభక్తి గీతాలాపన అందరిని ఆకర్షించింది. అనంతరం కేంద్ర మంత్రి దేవ్‌సిన్హ్‌చౌహాన్ స్కూల్‌ను విద్యార్థినిలను పలుకరిస్తూ అభినందలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయోధ్య శ్రీరాముని అక్షింతల శోభాయాత్ర

**కుందుర్పి, డిసెంబర్ 24 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న నిర్వహకులు



శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాల పోరాటంతో రామ జన్మభూమి అయిన అయోధ్యలో నూతనంగా నిర్మించబడుతున్న అయోధ్య రామాలయంలో 22 జనవరి 2024 తేదిన బలా రాముని విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా దేశంలోని ప్రతి కుటుంబానికి అయోధ్య రాముని ఆశీర్వాదాలు అక్షింతల రూపంలో చేరాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు సంకల్పించారు. అందులో భాగంగా అయోధ్య రాముని అక్షింతలు ఈ రోజు కుందుర్పికి వచ్చాయి. ఈ సందర్భంగా కుందుర్పి గ్రామ పెద్దలు భక్తాదులుప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు చేసి అక్కడి నుంచి మేలు తాళాలతో రామస్వామి గుడి వరకు ఊరేగించి అక్షింతలను రామాయాలనికి చేర్చారు. తదుపరి రామాలయంలో జరిగిన సమావేశంలో నిర్వహకులు మాట్లాడుతూ.. అయోధ్య రాముని అక్షింతలు కుందుర్పికి రావడం మనందరి పూర్వక జన్మసు కృతం అని, కుందుర్పికి అయోధ్య రాముని అక్షింతలను ప్రతి పంచాయితీకి ఈ నెల 28లోపల చేరిచ జనవరి 1వ తేది నుంచి ప్రతి ఇంటికి చేరుస్తామని అందుకు ప్రతి రామభక్తుడు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పాల్గొనేవారిపేర్లు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సత్యనారాయణశాస్త్రి, సర్పంచు మారుతీశ్వరి, అయ్యప్ప గురుస్వామి శేషాద్రి, అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం మండల ఇన్‌చార్జ్ గంగాధర్, నరహరి, గిరిధర్, నర్సింహులు, రమణ, ఎంపిటిసి భర్త అజయ్, పెద్ద ఓబులేసు, లక్ష్మణ్ మూర్తి, రాంబాబు, మంజునాథ, తూముకుంట ఆదినారాయణ, ఆపిలేపల్లి కిష్టప్ప, వెంకటేష్, వన్నూరు స్వామి, మహంతపురం రవి, మలయనూరు రాఘవేంద్ర, అయ్యప్ప స్వామి భక్తులు శివ స్వామి భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో తెలుగుదేశంపార్టీని గెలిపించుకుందాం-ఉమా

**-బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఉమా**

**బ్రహ్మసముద్రం డిశంబర్ 24 ప్రభాతవార్త,**

మండలంలోని పోలేపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం తెలుగుదేశం మండల కన్వీనర్ శ్రీరాములు అధ్యక్షతన జరిగిన బాబు ష్యూరిటీభవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమంకు మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్న కార్యక్రమంలో కళ్యాణదుర్గం తెలుగుదేశం ఇన్చర్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడుకు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ హామీల కరపత్రాలను ప్రజలకు అందించి వైసీపి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి భవిష్యత్తు బాగుపడాలి,నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు వివరించారు.మోసపూరిత హామీలను జగన్ ప్రజలకు చెప్పి 2019లో పార్టీని గెలిపించుకొన్నారని అన్నారు.గడిచిన నాలుగు సంవత్సరాలలో రైతులను మోసంచేసి డ్రిప్ పరికరాలు సబ్సిడీ అందించకుండా రైతులకు మరింతభారం అయ్యేలా చేశాడని రైతులను కష్టకాలంలో అదుకోవాల్సి ంది పోయి రైతులను పట్టించుకోకుండా పరిపాలన సాగించాడని రైతులకు వివరించారు.2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అత్యదిక మెజారిటీతో గెలిపిచాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## బీజేపీతో రైతుకు ప్రయోజనాలు

**డి.హిరేహాళ్ డిసెంబరు 24 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న బాజాపా నాయకురాలు వసుందర

కేంద్రంలోని బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోది రైతులకు, వ్యవసాయ కూలీలకు ఎన్నో ప్రయోజకరమైన పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింకా వసుందర తెలిపారు. ఆదివారం డి.హిరేహాళ్ మండలం మల్లికేతి గ్రామంలో ఈఓఆర్డీ నాగభూషణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మా సంకల్పం అభివృద్ధి చెందిన భారత దేశం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, రైతులకు, వ్యవసాయ కాలీలకు అందిస్తున్న ఉచిత పథకాల గురించి వివరించారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీల వలసల నియంత్రణకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విరివిగా నిధులు విడుదల చేస్తున్నారని సూచించారు. ఉపాధి పథకంతో రహదారులు, పక్కా ఇళ్ళ నిర్మాణం, మరుగుదొడ్లు, ప్రభుత్వ భవనాలు తదితర శాశ్వితమైన అభివృద్ధి పనులను చేడం జరుగుతోందని ఆమె చెప్పారు. అన్నదాతలకు సబ్సీడితో పంట ఎరువులు సరఫరా, సబ్సీడితో రూ.10లక్షలతో రైతు సంఘాలకు పంట పొలాలకు క్రిమి సంహారక పిచికారి డ్రోన్ మంజూరు, రైతు ఆర్థికాభివృద్ధికి పథకాలు, పీఎం కిసాన్ యోజనపథకం లాంటివి అందుబాటులోకి తెచ్చిన ఘనత మన దేశ ప్రధానిదేనని ఆమె చెప్పారు. దీంతో ఆగకుండ 13.5 కోట్లకు పైగా ఇంటింటికి ఉచిత తాగునీటి కొళాయిలు, 11 కోట్ల మంది అన్నదాతలకు రూ.2.6 లక్షల కోట్ల ఆర్థిక సహాయం, 4 కోట్ల మందికి పక్కా ఇళ్ల నిర్మాణం, ప్రధాన మంత్రి ఉజ్వాలా యోజన పథకం ద్వార 10 కోట్ల వంట గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం, ఉచిత బియ్యం పంపిణీ పెంపు లాంటి ఎన్నో పథకాలు మలు పరిచారని ఆమె తెలిపారు. సామాన్యులకు, అర్హులైన ప్రజలకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు ఇలా ఎందరో అభివృద్ధికి బాటలు వేసిన బీజేపీ ప్రభుత్వంకు ప్రజలు అండగా నిలువాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జి.శాంతకుమారి, ఉపాధిపథకం ఈసీ రవికుమార్, వెలుగు సీసీ వేణుగోపాల్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి ఆయా శాఖల ద్వారా అర్హులైన వారికి అందుతున్న సౌకర్యాలు, ఆర్థిక వనరులు తాదితర విషయాలు తెలిపారు. ఇందులో బిజేపీనాయకుడు జింకశేషు, మాజీసర్పంచి మల్లికార్జున, ఎఫ్ఎ తిప్పేస్వామి, రైతులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన కంబదూరు చర్చ్

**కంబదూరు,డిసెంబర్ 24,ప్రభాతవార్త:**



నేడు జరిగే క్రిస్మస్ వేడుకలకు కంబదూరులోని సి అండ్ ఐజి మిషన్ చర్చ్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.క్రైస్తవులు చర్చ్ మొత్తాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చ్‌లో సెక్రటరి దినకర్ ఫాదర్ జేమ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.క్రీస్తు పుట్టిన రోజు వేడుకలలో భాగంగా జరుపుకునే ఈ పండుగను క్రైస్తవులు అంత్యంత పవిత్రంగా భావిస్తారు.ఇప్పటికే మండలంలోని పలు చర్చ్‌లు క్రిస్మస్ వేడుకలకు సిద్దమయ్యాయి.

## ఘనంగా హనుమాన్ జయంతి

**లేపాక్షి, డిసెంబర్ 24 ప్రభాతవార్త**



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

మండలంలోని ఆంజనేయస్వామి దేవస్థానాల్లో భక్తులు ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మద్దిపి, కోడిపల్లి, పులమతి, చోళసముద్రం గ్రామాల్లో వెలసిన ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం ఆంజనేయస్వామికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల్లో మద్దిపి, కంచిసముద్రం గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బయనపల్లి రవి, నాగలింగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సదాశివారెడ్డి, ఆదిమూర్తి, మద్దిపి అంజి, రామ్మూర్తి, బంక్ అంజి, రమేష్, గిరి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## సెబ్అధికారుల దాడుల్లో పెద్దఎత్తున పట్టుబడ్డ అక్రమమద్యం



పట్టుబడ్డ అక్రమ మద్యం పాకెట్లు చూపుతున్న సెబ్ అధికారులు

**పుట్టపర్తి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా సెబ్ అధికారులు నిర్వహించిన పలు దాడులలో పెద్దఎత్తున అక్రమ మద్యం పట్టుబడింది. జిల్లా పోలీస్ కార్యాలయ వర్గాలు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పుట్టపర్తి జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు నిర్వహించిన దాడులలో పెనుకొండ స్టేషన్ పరిధిలో 1ముద్దాయి వద్ద నుండి 41 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అలాగే హిందూపురం సెబ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఇద్దరు ముద్దయిల వద్ద నుండి 60కర్ణాటక మద్యం పాకెట్లు, తనకల్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పక్కాసమాచారం మేరకు ఒక ముద్దాయి వద్ద నుండి 217 కర్ణాట మద్యం పాకెట్లను, మడకశిర సెబ్ ఇన్‌స్పెక్టర్ ఒక ముద్దాయి వద్ద నుండి 20 కర్ణాటక మద్యం పాకెట్లను పట్టుకొని సీజ్ చేయగా, ధర్మవరం సెబ్ స్టేషన్ పరిధిలోని ముదిగుబ్బ మండలం అడవిబ్రాహ్మణపల్లి నందు 50 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేసినట్లు తెలియజేశారు.

## 26న శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం... గురుస్వామి నాగప్ప

**కణేకల్లు, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం డిసెంబర్ 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ గురుస్వాములు చిక్కన్న, నాగప్పలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేదీన గ్రామోత్సవం నిర్వహిస్తున్నామని, ఉదయాన్నే స్వామివారిని మేళ తాళాలతో వడియారంచెరువు దగ్గరకుతీసుకువెళ్లి వసంతోత్సవం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వివిధ హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారిని వెండి రథంపై ప్రత్యేకంగా అలంకరించి పట్టణ పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. కావున భక్తాదులు, ప్రజలు ఈ గ్రామోత్సవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామిమాల వేసిన అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బాబు రావాలి ఏపి బాగుపడాలి...

### క్లస్టర్ ఇంచార్జి ఆనంద్ రాజులు...

**కణేకల్లు, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తెదేపా నాయకులు...

మండల కేంద్రం దిగువగేరి 133 బూతు నందు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి ఆనంద్ రాజులు ఆధ్వర్యంలో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ సూపర్ సిక్స్ మేనిపెస్టోను ప్రజలకు వివరించారు. చంద్రబాబు అధికారంలోకి రావడమే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అని అన్నారు. గడిచిన వైసిపి పాలనలో పేద, మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. 2024లో తెలుగుదేశం పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి ఆనందరాజులు, యూనిట్ ఇంచార్జి చాంద్‌బాషా, రమేష్‌బాబు, జిలాన్, సలాం, షాకీర్, అల్తాఫ్, క్రాసింగ్ అబ్దుల్లా, వలి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.20వేలు విరాళం....

**బొమ్మనహాళ్, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**



విరాళం అందిస్తున్న దృశ్యం...

మండల కేంద్రంలోని ఎస్సి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న మూడుముక్కలమ్మ అమ్మవారి ఆలయానికి మండల కురుబ సంఘం అధ్యక్షులు పరమేశ్వర ఆదివారం రూ.20వేలు విరాళం అందించారు. నూతన ఆలయ నిర్మాణ కమిటి వారి ఆహ్వానం మేరకు ఆలయ నిర్మాణ పనులను మండల కురుబ సంఘం అధ్యక్షులు పరమేశ్వర పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని కమిటి సభ్యులకు తెలిపారు. 2024ఫిబ్రవరి నెలలో ఆలయ ప్రారంబోత్సవం నిర్వహిస్తామని కమిటి సభ్యులు తెలిపారు.

## సామాన్యుడి శంఖారావంతో ప్రజలకు మరింత చేరువ... బాబు.

**రాయదుర్గం, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆమ్‌ఆద్మి పార్టీ కన్వీనర్ బాబు...

సామాన్యుడి శంఖరావం నినాదంతో ప్రజలకు మరింత చేరువ అవుతామని ఆమ్ ఆద్మిపార్టీ రాయదుర్గం నియోజకవర్గం కన్వీనర్ బి. వెంకటరమణబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆమ్ ఆద్మిపార్టీ కార్యాలయంలో ఆదివారం విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆమ్ ఆద్మిపార్టీ వ్యవస్థాపక జాతీయ కన్వీనర్, డిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రివాల్ స్ఫూర్తితో సామాన్యులు కూడా చట్టసభల్లోకి వెళ్లడానికి మనకున్న ఏకైకఆయుధం మనఅవినీతి రహిత సిద్ధాంతమన్నారు. దానికోసం రాయదుర్గం నియోజకవర్గంలో సామాన్యుడి శంఖారావం పేరుతో ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం కోసం నియోజకవర్గంలో కార్యకర్తలు అందరూ సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జరుగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలో మార్పు కోరుకునే సామాన్యులు, విద్యావంతులు, యువకులు, మహిళలు, శ్రామికులు ప్రతిఒక్కరూ మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కె. అబ్దుల్లా, పట్టణ కన్వీనర్ గోవిందరాజులు, ఆంజి, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవాలు జరుపుకోలేని దుస్థితిలో పాలకులు...

**రాయదుర్గం, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**



విలేఖర్లతో మాట్లాడుతున్న న్యాయవాది ప్రతాప్‌రెడ్డి

దేశానికి అన్నంపెట్టే రైతన్న అన్నంలేక విలవిలాడే పరిస్థితికి వచ్చినా పాలకులు, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని కనీసం రైతు దినోత్సవాలను కూడా జరుపుకోలేని దుస్థితిలో పాలకులు ఉన్నారని సామాజిక కార్యకర్త, న్యాయవాధి గౌని ప్రతాప్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అథితిగృహంలో ఆదివారం ఆయన ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి వస్తువు ధరను నిర్ణయించే స్వేచ్చ వాటి తయారీదారునికి ఉన్నప్పుడు ఆరుకాలం శ్రమించి పండించిన పంట ఉత్పత్తులకు ధరను నిర్ణయించే స్వేచ్చలేని దౌర్భాగ్యస్థితిలో ఉన్నామని పేర్కొన్నారు. స్వార్థంతో ప్రజాసేవ ముసుగులో నాయకుల పుట్టిన రోజులు గుర్తుపెట్టుకొని ఆడభరంగా సంభరాలు జరుపుకునే ఈ సమాజం అందరికి అన్నంపెట్టే అన్నదాతల దినోత్సవాన్ని మరిచిపోవడం దౌర్భాగ్యమన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో 2.81లక్షల ఎకరాల సాగుభూమి ఉండగా 32వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు సౌకర్యం ఉందని మిగిలిన భూమి వ్యవసాయ ఆధారిత భూమి ఉందని వర్షాబావంతో పంటలు పండకా రైతులు కూలీ పనులు చేసుకునే స్థాయికి దిగజారారన్నారు. రాయదుర్గన ప్రాంత రైతులకు సాగునీరు అందిస్తామని ప్రజా ప్రతినిధులు ఏళ్ల తరబడి చెబుతున్నా నేటికి సమస్యను పరిష్కరించిన పాపాన పోలేదని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పట్టించుకోకపోతే దేశం అదోగతి పాలవుతుందని తెలిపారు. తాము రైతుల సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ గ్రామాన తిరిగి రైతులతో చర్చించి వారి సూచనలు తీసుకొని పరిష్కారానికి చేపట్టాల్సి న చర్యలను గుర్తిస్తామన్నారు. రైతు కమిటిలు ఏర్పాటుచేసి వాటి ద్వారా సమస్యల కోసం పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. గ్రామాలకు వెళ్లిన సమయంలో రైతులంతా ఏకతాటిపై నిలబడి సమస్యలను వివరించి పరిష్కారానికి సూచనలు ఇవ్వాలని కోరారు.

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆర్.జె.రత్నాకర్

**పుట్టపర్తి, డిసెంబర్ 24, ప్రభాతవార్త**



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.జె.రత్నాకర్

తెలుగుదేశం పార్టీ శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన క్యాలెండర్‌ను శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.జె.రత్నాకర్ మాట్లాడుతూ, సేవే మార్గం, ప్రేమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమతమ పరిధిలో సేవలు అందించాలని ఆకాంక్షించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామకోటి ఆదినారాయణతో పాటు గోపాల్ నాయుడు, కేసాని ఆదినారాయణ, మైనారిటీ నాయకులు సయ్యద్ బాషా, ఆరవ ఇంచార్జ్ బేకరీ నాయుడు, శ్రీనివాసులు, పోతన్న, నారాయణప్ప, చంద్రశేఖర్, గోల్డ్‌షాప్ కుమార్, పీట్ల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరరెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న ఎంపిపి

**బ్రహ్మసముద్రం డిశంబర్ 24 ప్రభాతవార్త,**



భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న ఎంపిపి

మండలంలోని బొమ్మగానివల్లి మాజి సర్పంచ్ భర్త పరమేశ్వరరెడ్డి శనివారం అనారోగ్యంలో మృతిచెందిన విషయం తెలుసుకొన్న ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి పరమేశ్వరరెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంభ సభ్యులను పరామర్శించి కుటుంభంకు వైయస్‌అర్‌సీపి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగావుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అదినారాయణరెడ్డి,డీలర్ హనుమంతరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## గడ్డివాము దగ్ధం - రూ.60 వేలు నష్టం

**లేపాక్షి, డిసెంబర్ 24 ప్రభాతవార్త**



దగ్ధమవుతున్న గడ్డివాము

మండల కేంద్రమైన లేపాక్షికి సమీపంలో ఓ గడ్డివాము ఆదివారం సాయంత్రం దగ్ధమైంది. ఎవరూ లేని సమయంలో గడ్డివాముకు నిప్పు అంటుకోవడంతో అగ్ని ప్రమాదం సంభవించినట్లు బాధితుడు అంజినప్ప పేర్కొన్నారు. తమకు వున్న కాస్త గడ్డి అగ్గిపాలు కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతు తెలిపారు. గడ్డివాము దగ్ధంతో దాదాపు 60 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. తమకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం వచ్చే విధంగా సహకరించాలని ఆయన అధికారులను కోరుతున్నారు.

## కునుకుంట్లలో కల్లుగీత కార్మికుడు మృతి

**తాడిమర్రి, డిసెంబర్ 24 ప్రభాతవార్త**



మృతిచెందిన కోదండ రాముడు (ఫైల్‌ఫోటో)

మండలంలోని కునుకుంట్ల గ్రామంలో కల్లుగీత కార్మికుడు ఈడిగ కోదండ రాముడు గుండెపోటుతో మరణించారు. దాదాపు 60 సంవత్సరాలు ఉన్న కోదండ రాముడు, కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో 108లో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. ఆయన మృతిపట్ల కల్లుగీత కార్మిక సంఘం తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని కోరారు. కల్లుగీత కార్మికులకు ఉపాధిఅవకాశం పెంపొందించేలా చూడాలని మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈడిగ సంఘం నాయకులు పెన్నదరి ఓబుళపతి కోరారు.

## నేత్రానందకరంగా శ్రీ హనుమద్‌వ్రత దీక్షా మహోత్సవం- ధీక్షా విరమణలు

**గుంతకల్లు, డిసెంబర్ 24 ప్రభాతవార్త**



హనుమద్‌వ్రతం దృశ్యం



ఒంటె వాహనంపై విశేష అలంకరణలో శ్రీనెట్టికంటుడు దేవాలయ ప్రాకారోత్సవం.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన శ్రీ హనుమద్‌వ్రతం పూజాకార్యక్రమంతో పాటు శ్రీవారి ధీక్షాపరులైన భక్తాదులు తమ తమ మండల, అర్ధమండల ధీక్షల విరమణ మహోత్సవం కార్యక్రమాలు నేత్రానందకరంగా భక్తులను అలరించింది. ఈ సందర్భంగా దేవాలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, అనువంశిక ధర్మకర్త సుగుణమ్మల పర్యవేక్షణలో ఎఈఓ మల్లికార్జున, సూపరింటెండెంట్ వెంకటేష్‌ల ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆలయ వేదపండితులు, ఆలయ అర్చక బృందంలు శ్రీ హనుమద్‌వ్రత మహోత్సవంలో భాగంగా శ్రీస్వామి వారిని విశేష అలంకరణలచే నేత్రానందకరంగా తీర్చిదిద్ది ప్రత్యేకంగా విశేష పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంలో మూలవరులైన శ్రీస్వామివారికి విశేష అభిషేకాలు,సువర్ణ వజ్రకవచ,పుష్ప ధారణలతో అలంకరించి ప్రత్యేకపూజలను నిర్వహించగా భక్తులు నేత్రానందకరంగా శ్రీస్వామివారిని దర్శించుకుని,వారి వారి మ్రొక్కులను తీర్చుకున్నారు. శ్రీస్వామి వారిని విశేష గజపుష్పమాలలు, వివిద రకాల పండ్లతో మాలలుతో పాటు విశేషపుష్పముల మాలలలో అత్యంత రమణీయంగా అలంకరించారు. తదుపరి వేదపండితులు ఆధ్వర్యంలో శ్రీస్వామివారి హనుమద్‌వ్రతం పఠనం,భక్తులచే వివిదశ్లోకాల పఠనం గావించగా భక్తులు ఆనందపరవశంలో తమ భక్తిని చాటుకున్నారు.అనంతరం శ్రీవారికి ప్రత్యేక మంగళ హారతులు,విశేష మహామంగళ హారతులు నడుమ అర్చక,వేదపండితుల బృందం కార్యక్రమం పూర్ణాహుతి నిర్వహించగా దీక్షాపరులు దీక్షా విరమణలు గావించారు. శ్రీస్వామి వారి ప్రసాద పూర్వకంగా అర్చక బృందం భక్తాదులకు, ధీక్షాపరులకు వివిద కంకణాలను,గంధం, నెయ్యి,పంచామృతం తదితర ప్రసాదాలను వితరణగా పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా సాయంత్రం శ్రీవారిని ఉష్ట్ర (ఒంటె) వాహనంపై వేంచేపు చేసి దేవస్థానం ప్రాకారోత్సవంను అత్యంత వైభవంగా నిర్వహించగా భక్తాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, పలువురు దేవస్థానం కమిటీ సభ్యులుతో పాటు వాలంటీర్లుగా వివిద సేవాసంఘాల శ్రేణులు, పోలీసులు పర్యవేక్షణగా శ్రీవారి సేవలకు సహకరించారు.

# ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే కందికుంట విరాళం

తనకల్లు, డిసెంబర్ 24, ప్రభాతవార్త:
మండల పరిధిలోని మండ్లిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి కదిరి మాజీ ఎమ్మెల్యే, కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ రూ. 50వేలు విరాళం ప్రకటించడం జరిగింది. అంతేకాకుండా ఆలయానికి అవసరమయ్యే గ్రానై ట్‌ను తాను తీసిస్తానని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఊరిలో శాశ్వతంగా ఉండేవి గుడి, బడి కాబట్టి గ్రామంలో నిర్మించే గుడికి గ్రామప్రజలకు కోరిక మేరకు తనవంతు సహాయాన్ని చేస్తా నని ఇచ్చిన హామీ ఇవ్వ డం జరిగింఇ. ఈ సందర్భంగా గ్రామం లోని మ హిళలు, పిల్ల లు, పెద్దలు అందరూ కలిసి కందికుం టకు ఘన స్వాగతం పలి కారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


విరాళం ప్రకటిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

# జిల్లా టెలీఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా పిఎల్ ఆంజినేయులు

కదిరి, డిసెంబర్ 24 ప్రభాతవార్త
ఉమ్మడి అనంతపురం జిల్లా టెలీఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా పట్టణానికి చెందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు డిఎల్ ఆంజినేయులను నియమిస్తూ ఆదివారం ఆ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కమిటీ మెంబర్‌గా ఎంపికైన డిఎల్ ఆంజినేయులును ఆదివారం పట్టణంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఎంపికకు సహకరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారధి, కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, దళిత మోర్చ రాష్ట్ర అధ్యక్షులు దేవానంద్, సీనియర్ నాయకులు ఉత్తమ రెడ్డి, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీలో సుదీర్ఘ కాలం పని చేసినందుకు తనపై నమ్మకం ఉంచి బాధ్య తలు అప్పగించినందుకు ధన్య వాదాలు తెలిపారు. మరిం త బాధ్యతతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సన్మానించిన వారిలో ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు చంటి, నాయకులు నాగార్జున, అశోక్, సాగర్, వెంకటరమణ, మైనుదీ ్దన్, ఇంతియాజ్, నందిశెట్టి బాబు, శ్రీనివాసులు, వెంకటేష్, శ్రావణ్, కిష్టప్ప తదితరులు ఉన్నారు.


డిఎల్ ఆంజినేయులును సత్కరిస్తున్న బిజెపి నాయకులు

# వైసిపి సోషల్‌మీడియా మండల కన్వీనర్‌గా పిడుగు పెద్దన్న

తనకల్లు, డిసెంబర్ 24, ప్రభాతవార్త:
తనకల్లు మండల వైసిపి సోషల్‌మీడియా కన్వీనర్‌గా మండలానికి చెందిన వైసిపి నాయకులు పిడుగు పెద్దన్న, కోకన్వీనర్‌లుగా కె.తాహీర్, టి. వెంకటచలపతి, కార్తికేయ, ఆచారిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎంపికకు కారణమైన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, కదిరి ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డికి, సోషల్‌మీడియా ఇన్‌చార్జ్ సజ్జల భార్గవ్‌రెడ్డి, సోషల్‌మీడియా సత్యసాయి జిల్లా కోకన్వీనర్ మెగా అంజాద్‌కు, కదిరి నియోజకవర్గ సోషల్‌మీడియా ఇన్‌చార్జ్ బుసనగారి సూర్యశేఖర్‌రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయుడుకు ధన్యవాధాలు తెలిపారు. ఈ సందర్భంగా సోషల్‌మీడియా మండల కన్వీనర్ పిడుగు పెద్దన్న మాట్లా డుతూ సోషల్ మీడియా పదు వులు ఇచ్చినందుకు మేము వైసిపి పార్టీకి ఎంతో రుణపడి ఉ న్నామనీ, ముఖ్యమంత్రి జగ న్ మోహన్ రెడ్డిని వచ్చే ఎన్ని కలలో మరలా గెలిపించుకో వడా నికి కృషి చేయడంలో మా కర్తవ్యాన్ని మేము నెరవేరు స్తామని తెలిపారు.


పెద్దన్నకు సోషల్‌మీడియా ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

# బళ్లారి అయ్యప్పస్వామి దేవాలయంలో
## - 27న 41వ వార్షిక మహామండల పూజా కార్యక్రమం

బళ్లారి, డిసెంబర్24, ప్రభాతవార్త; నగరంలోని రాఘవేంద్ర కాలనీలో గల శ్రీ శబరిమల అయ్యప్పస్వామి దేవాలయంలో ఈనెల 27వ తేదీన 41వ వార్షిక మండల పూజా కార్యక్రమం జరగనున్నట్లు శ్రీ శబరి అయ్యప్పట్రస్టు అధ్యక్షుడు జయప్రకాష్‌గుప్తా తెలిపారు. స్థానిక అయ్యప్పస్వామి దేవస్థానంలో ఆదివారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన అయ్యప్పస్వామి దేవస్థానం నిర్మాణం జరిగినప్పటి నుంచి 40 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మండలి పూజా కార్యక్రమం జరుగుతున్నట్లు, ఈసారి కూడా 41వ వార్షిక మండలపూజ ఈనెల 27వ తేదీన జరుపుతున్నట్లు తెలిపారు. మాల ధరించిన అయ్యప్ప భక్తులు అందరూ అయ్యప్పస్వామి దేవస్థానానికి చేరుకొని మండలపూజలో పాల్గొంటారన్నారు. రాష్ట్ర యువజనసేవలు, క్రీడాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర, నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డిలు అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం జరిగే సంగీత గానాలాపన కార్యక్రమంలో బళ్లారికి చెందిన కుమారి సృష్టిచే భక్తిగీతాల కార్యక్రమం ఉంటుందని, సంగీత క్షేత్రంలో చిన్ననాటి నుంచి తన కంఠ మాధుర్యంతో వివిధ సంగీత పోటీల్లో, టీవీ షోల్లో పాల్గొని పేరు, ప్రఖ్యాతలు పొందారని చెప్పారు. జీ.కన్నడ ఛానెల్‌లో సరిగమప పాటల పోటీల్లో సెమీ ఫైనల్స్ వరకు చేరుకున్నారని, గాన కిషోరి, యంగ్ అచీవర్ అన్న అవార్డులు పొందారని చెప్పారు. 27వ తేదీన ఉదయం 6 గంటలకు ధ్వజారోహణ, 6;30 గంటలకు విశేష అష్టద్రవ్యాభిషేకం, 7;30 గంటల నుంచి 9;30 గంటల వరకు గణహోమం, మృత్యుంజయ హోమం, నవగ్రహ హోమం, శ్రీ అయ్యప్పస్వామి హోమం, సుదర్శన హోమం, శివుడికి రుద్రాభిషేకం జరుగుతాయి. 10 గంటలకు మహామంగళహారతి, 10;30 గంటలకు లక్షార్చనతో పాటు విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. రాత్రి 9;45 గంటలకు అయ్యప్పస్వామి గర్భగుడి ప్రాంగణంలోని 18 మెట్లు పడిపూజ జరుగుతుందన్నారు. ఈ సందర్భంలో ట్రస్టు కార్యదర్శి హెచ్‌ఎం మంజునాథ్, మహేష్‌కుమార్, గాయని సృష్టి, ఆమె తల్లిదండ్రులు డాక్టర్ సురేష్, సునీతలు పాల్గొన్నారు.



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న శ్రీ శబరి అయ్యప్పట్రస్ట్ అధ్యక్షుడు జయప్రకాష్‌గుప్తా

# జై శ్రీరామ్ స్మరణతో అంజనాద్రి పర్వతంపై హనుమాన్ భక్తుల మాల విసర్జన
## - కొప్పళ జిల్లా అంజనాద్రి పర్వతంలో భక్తుల జనసాగరం

బళ్లారి, డిసెంబర్24, ప్రభాతవార్త; హనుమంతుడి జన్మస్థలంగా పరిగణిస్తున్న కొప్పళ జిల్లాలోని అంజనాద్రి పర్వతం హనుమ మాల ధరించిన భక్తులతో నిండిపోయింది. ఆదివారంనాడు మాల విసర్జన జరిగే కార్యక్రమానికి రాష్ట్రంలోని బళ్లారి, రాయచూరు, కొప్పళ, బీదర్, గుల్బర్గా, హుబ్బళి, దార్వాడ్, బెళగావి తదితర చోట్ల నుంచి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. కాషాయ వస్త్రాలతో మాల ధరించి దీక్ష చేపట్టిన వేలాది మంది భక్తులు అంజనాద్రి పర్వతంపై వెలిసిన శ్రీ హనుమాన్ దేవస్థానంలో మాలవిసర్జన చేయడం ఆనవాయితీ. కొప్పళ జిల్లా గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డి కూడా హనుమ మాల ధరించిన వారిలో ఉన్నారు. గదగ్, బెళగావి నుంచి వచ్చిన అభిమానులు ప్రధాని మోదీ చిత్రపటాలు పట్టుకొని మోదీకి జై అంటూ, మళ్లీ ప్రధాని అవతారంటూ నినాదాలు చేయడం కనిపించింది.

అలాగే స్వాతంత్ర్య యోధుడు వీరసావర్కర్, పవర్‌స్టార్ పునీత్ రాజ్‌కుమార్ ఫోటోలు కూడా మరికొందరు చేతపట్టుకొని అంజనాద్రి పర్వతంపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. 2007 నుంచి అంజనాద్రి పర్వతంపై హనుమ మాలధారణ, విసర్జన పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈసారి అధిక సంఖ్యలో భక్తులు మాల ధరించి హాజరుకావడం విశేషం.


కొప్పళ జిల్లా అంజనాద్రి పర్వతం హనుమాన్ దేవస్థానం వద్ద వేల సంఖ్యలో హాజరైన హనుమాన్ భక్తులు

# ఆటో స్టాండ్‌లకు నగరపాలికె పేరు చేర్చడంపై ప్రతిఘటన

బళ్లారి, డిసెంబర్24, ప్రభాతవార్త; నగరంలో వివిధ చోట్ల కూడళ్లల్లో ఉన్న ఆటో స్టాండ్‌లకు మహానగరపాలికె యంత్రాంగం ఇంతకముందు ఆటో సంఘాల పేరిట ఉన్న బోర్డుల్ని తొలగించి నగరపాలికె పేరును తగిలించడంతో ఆటో డ్రైవర్‌లు, యజమానులు నగరంలో ప్రతిఘటన చేపట్టారు. కొన్ని సంవత్సరాలుగా వివిధ యూనియన్‌ల పేరిట సర్కిళ్లలో ఆటో స్టాండ్‌ల వద్ద బోర్డులు ఏర్పాటు చేసుకొని ఆటోలను పార్కింగ్ చేసుకునేవారు. అయితే ఆటో యూనియన్‌ల పేర్లు, సంఘాల పేర్లు తొలగించే చర్యకు నగరపాలికె యంత్రాంగం దిగడంతో ఆటో యూనియన్‌ల నాయకులు తమ కార్యకర్తలతో ఆందోళనకు దిగారు. నగరంలో హుండేకార్ రమేష్ ఆటో యూనియన్ పేరిట ఆటో స్టాండ్‌లు ఉండేవి. అలాగే కె.తాయప్ప పేరిట మరొక ఆటో యూనియన్ ఆయా సర్కిళ్లల్లో పార్కింగ్‌ల వద్ద బోర్డులను ఏర్పాటు చేసుకున్నారు. అయితే నగరపాలికె అధికారులు ఆయా సర్కిళ్లలో ఉన్న బోర్డులు తొలగించి నగరపాలికె పేరిట బోర్డులు పెట్టడంతో వారు పాలికె అధికారులు చెప్పా పెట్టకుండా తమ బోర్డులను తొలగించడం ఖండనీయమని ఆటో డ్రైవర్‌ల యూనియన్ నాయకులు ఖండించారు. నగరపాలికె కమిషనర్ రాజకీయ ఒత్తిడి కారణంగా అధికారుల్ని ఆదేశించి ఈ చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. తక్షణం ఆటో పర్కింగ్ స్థలాల్లో తిరిగి తమ యూనియన్ల పేరిట బోర్డులకు అవకాశం కల్పించాలని, లేనిపక్షంలో తమ పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.


నగరంలో ప్రతిఘటన చేస్తున్న ఆటో డ్రైవర్లు

# ఘనంగా హనుమద్‌జయంతి వేడుకలు

యల్లనూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త
మండలంలోని చిలమకూరు గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో హనుమద్‌జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార ్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా అక్కడ వెలసిన యల్లమ్మతల్లిని భక్తులు దర్శించుకున్నారు. ఈ వేడుకలు బాలాంజినేయ స్వామి, సర్పంచు పెద్దనాగరాజు, గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిగాయి. అనం తరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ప్రభుత్వ విద్య సలహా దారుడు ఆలూరు సాంబశివారెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండల వైకాపా నాయకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు రాతిదూలం పోటీలను ప్రారంభించారు.


ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం


రాతిదూలం పోటీలను ప్రారంభిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

# వైభవంగా శ్రీరంగనాథస్వామి కల్యాణోత్సవం

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 24 ప్రభాతవార్త
మండలంలోని ఆలూరు కోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరం గనాథ స్వామి వారి కల్యాణోత్స వం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగిఒది. ధనుర్మాసం పురస్కరించుకుని యాడికి చెందిన ఆలూరు రామచంద్రుడు కుటుంబసభ్యులు స్వామివారి కల్యాణోత్స వాన్ని జరిపించారు. ఇందులో భాగం గా మంగళ వాయిద్యాల నడుమ, సుగంధ పుష్పాలతో శ్రీదేవి, భూదేవి సమేత రంగనా థస్వామి ఉత్స వవిగ్రహాలను ప్రత్యేకంగా అలంకరి ంచి శాస్త్రోక్తంగా వేదపం డితులు వెంకట్రావు, సుబ్బారావు, యోగా నందశర్మలు కల్యా ణోత్స వాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై కల్యాణోత్స వాన్ని తిలకించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారా యణరెడ్డి, కాశీం, తదితరులు పాల్గొన్నారు.


శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామికి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

# ముళ్లకంపలను తొలగించిన అధికారులు

వార్త ప్రభావం

యల్లనూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని పాతపేట వద్ద వున్న వెలుగు కార్యాలయం పక్కన నుండి మంగళకాలనీలోని వెళ్లే దారికి ఇరు వైపులా ఏపుగా పెరిగిన ముళ్ల కంపలను అధికారులు ఆదివారం జెసి బితో తొలగించారు. నిత్యం వందల వాహనాలు, స్కూల్ బస్సులు ఈ దారి గుండా తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ నెల 14వ తేదీన వార్త దినపత్రికలో "దారికి ఇరువైపులా ముళ్లకంపలు - పట్టించుకోని అధికారులు" అన్న శీర్షిక ప్రచురించడం జరిగింది. దీంతో స్పందించిన అధికారులు దారికి ఇరువైపులా వున్న ముళ్లకంపలను తొలగించారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


రోడ్డుకు ఇరువైపులా ముళ్లకంపలు తొలగించిన దృశ్యం

# ఘనంగా హనుమద్‌వ్రతం

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 24 ప్రభాతవార్త
పట్టణ సమీపంలోని కడపరోడ్డులో వున్న శ్రీయోగివేమన ఆశ్రమంలో ఆదివారం శ్రీహనుమద్ వ్రతాన్ని ఆశ్రమ నిర్వాహకులు విష్ణుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీమహాగణపతిపూజ, స్వస్తివాచనము, రక్షాధారణ, కలశ స్థాపన, ధ్వజారోహణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవి ధంగా హనుమద్ సూక్తమ్, క్షీర, పంచామృ తాభిషేకము, 108 మార్లు హనుమాన్ చాలీసా పారాయణము, హనుమద్ అష్టోత్తర పుష్పపూ జ, కంకణపూజ, శ్రీరామభక్తబృందం వారిచే రామభజన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సుందరకాండ ప్రవచనము కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.


ఆంజనేయస్వామిని అలంకరించిన దృశ్యం

# నేడు దత్తజయంతి వేడుకలు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త
పట్టణంలోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయం ఎదురుగా వున్న శ్రీదత్తాత్రేయ స్వామి ఆలయంలో సోమవారం శ్రీదత్తజయంతి వేడుకలను ఘనంగా నిర్వం చనున్నారు. జయంతి ఉత్స వాల్లో భాగంగా ఉదయం అర్చకులు మారు తిస్వామి ప్రాతఃకాల పూజ, మహన్యాసపూర్వక ఏకాదశవార రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, శ్రీగణపతి, నవగ్రహ సహిత దత్త హోమాలు, శ్రీద త్తవ్రతము, స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, మధ్యాహ్న హారతి తదితర పూజా కార ్యక్రమాలు నిర్వహించనున్నారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.


శ్రీదత్తాత్రేయస్వామి మూలవిరాట్టు

# ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన భోగాతి నారాయణరెడ్డి

యల్లనూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త
కడప జిల్లా సింహాద్రిపురంలో ఆదివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మార్కెట్ యార్డు మాజీచైర్మన్ భోగాతి నారాయణరెడ్డి, యల్లనూరు మండల జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. యల్లనూరు మండల పరిస్థితులను వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.


సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన భోగాతి నారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు

# 28న శ్రీరమణమహర్షి 144వ జయంతి వేడుకలు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త
పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీరమణమహర్షి ఆశ్ర మంలో స్వామివారి 144వ జయంతి వేడుకలు ఈ నెల 28వతేదీ గురువారం ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం ఆత్మవి చారణ, స్వామివారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు వివి బ్రహ్మం అంధులకు దుప్పట్లు అందచేయను న్నా రు. సాయంత్రం వివి బ్రహ్మం ఉపన్యాస కార ్యక్ర ⁻మ ం, రాత్రి అనంతపురంకు చెందిన నృత్య కళానిలయము సంధ్యామూర్తి ఆధ్వర్యంలో భరతనాట్య ప్రదర్శన నిర్వహించను న్నారు. హాజరైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించు కోవాలని నిర్వా హకులు వివి బ్రహ్మం, రమణమహేష్‌లు తెలియచేశారు.


శ్రీరమణమహర్షి

# గుండెపై ఉన్న భారీ క్యాన్సర్ కణతిని తొలగించి యువకునికి ప్రాణం పోసిన మార్క్ వైద్యులు


గుండెపై వున్న కణతిని తొలగించిన దృశ్యం


ఆపరేషన్ చేయించుకున్న యువకుడు


మీడియాతో మాట్లాడుతున్న వైద్యులు డాక్టర్ అమర్ మహేష్, డాక్టర్ మిల్టన్

అనంతపురం ఓల్డ్‌టౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త
గుండె మీద ఏర్పడిన భారీ క్యాన్సర్ కణతిని తొలగించి యువకునికి ప్రాణం పోశారు అనంతపురంలోని మార్క్ ఆసుపత్రి వైద్యులు. ఈ సందర్భంగా ఆదివారం పేషెంట్‌తో కలిసి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాయదుర్గం డి.హీరేహాల్ మండలం తిమ్మలాపురంకు చెందిన వన్నూరుస్వామి అనే 37 ఏళ్ల యువకుడు 6 నెలల నుండి ఛాతిలో నొప్పి, ఆయాసం, రాత్రిపూట జ్వరం లక్షణాలతో మార్క్ ఆసుపత్రికి రాగా సిటీస్కాన్ పరీక్ష చేసి గుండె దగ్గర పెద్ద కణతి వుందని, సర్జరీ ద్వారా తీసివేయాలని తెలియచేసి మార్క్ ఆసుపత్రి కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ రాఘవేంద్రమూర్తి పేషెంట్‌ను ఆరోగ్యశ్రీ పథకం కింద ఆడ్మిట్ చేసుకుని ఓపెన్ హార్ట్ సర్జరీ చేసి ఛాతిలో కణతి చాలా పెద్దగా వుండి గుండెకు, బృహద్దమనికి (అయోర్టా) మరియు ఎడమ ఊపిరితిత్తికి పూర్తిగా ఆతుక్కుని వుండడంతో 4 గంటలు శ్రమించి వాటి నుండి కణతిని జాగ్రత్తగా వేరుచేసి కణతిని ఛాతి నుండి పూర్తిగా తొలగించారు. కణతి ఎడమ ఛాతిని పూర్తిగా ఆక్రమించడంతో ఎడమ ఊపిరితిత్తి పూర్తిగా అభివృద్ధి చెందలేదు. కణతి 3 కిలోల బరువు వుందని తెలిపారు. ఆసుపత్రి ఎండి డాక్టర్ అమర్ మహేష్, చైర్మన్ డాక్టర్ మిల్టన్ మాట్లాడుతూ తీసివేసిన కణతిని రెండు కోట్ల మందిలో ఒకరికి వచ్చే అత్యంత అరుదైన మీడియాస్టినల్ ఇమ్మెచ్యూర్ టెరటోమా అనే క్యాన్సర్ పాథాలజీ ల్యాబ్‌లో గుర్తించారని, ఛాతిలో గుండె మీద ఇంత పెద్ద కణతితో పేషెంట్ ఇన్నేళ్లు బ్రతికి వుండడం తమకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఇది క్యాన్సర్ కణతి కావడంతో పేషెంట్‌కు తదుపరి కెమోథెరపీ అవసరమని తెలియచేశారు.

ఈ సర్జరీని ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచితంగా చేశామని, పేషెంట్ కోలుకుని 6 రోజుల్లో డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పుడు క్లిష్టమైన గుండె శస్త్ర చికిత్స ల కోసం బెంగుళూరు, హైదరాబాద్ వంటి అత్యాధునిక పరికరాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన గుండె వైద్యం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తమ సేవలను అనంతపురం ప్రజలందరూ తప్పక ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియచేశారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి

లేపాక్షి, డిసెంబర్ 24 ప్రభాతవార్త
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా, వీరభద్రస్వామి దేవాలయాన్ని కేంద్ర టెలి కమ్యూనికేషన్‌శాఖామంత్రి దేవ్‌సిన్స్‌చౌహన్ ఆదివారం సందర్శించారు. ఆయనకు అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస కుమార్‌లు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. అనంతరం లేపాక్షి ఆలయంలోని శిల్పాలు, తైలవర్ణ చిత్రాల విశిష్టతలను ఆయనకు వివరించారు. ఏడు శిరస్సు ల నాగేంద్రుడు, అంసపూర్తి కళ్యాణమండపం, నాట్యమండపంలోని శిల్పాలు, చిత్రాల చరిత్రను కేంద్ర మంత్రికి వివరించారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్రస్వాములకు ఆయన విశేష పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం బిజెపి నాయకులు మంత్రిని ఘనంగా సత్కరించారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు వజ్ర భాస్కర్‌రెడ్డి, బిజెపి నాయకులు మేడికుర్తి హరి, పిడి పార్థసారధి, బిజెపి మండల అధ్యక్షులు నరసింహామూర్తి, డిప్యూటి తహశీల్దార్ కుమార్‌రెడ్డిస్వామి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


లేపాక్షి ఆలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న కేంద్ర మంత్రి


ఆలయ చరిత్ర, విశిష్టతను తెలుసుకుంటున్న దృశ్యం


కేంద్ర మంత్రిని సత్కరిస్తున్న దృశ్యం

